క్లుప్తంగా

కేజీబీవీ తనిఖీ



విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షిస్తున్న డిప్యూటీ డీఈవో శివప్రకాష్‌రెడ్డి

దొరవారిసత్రం : స్థానిక కేజీబీవీ పాఠశాలను బుధవారం గూడూరు సబ్ డివిజన్ డిప్యూటీ డీఈవో శివప్రకాష్‌రెడ్డి తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు. డిజిటల్ తరగతులపై ఆరా తీశారు. పాఠశాలలో సదుపాయల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంఈవో మునిశేఖర్, కృష్ణయ్య, స్పెషల్ ఆఫీసర్ పార్వతి ఉన్నారు.

కనుల పండువలా శాంతి కల్యాణం



శాంతి కల్యాణం చేస్తున్న అర్చకులు

చిల్లకూరు : స్థానిక గంగమ్మ ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్టాపనలో భాగంగా బుధవారం శాంతి కల్యాణాన్ని కనుల పండువలా నిర్వహించారు. అనంతరం వసంతోత్సవం చేపట్టారు. భక్తులకు అన్నదానం చేశారు.

భవిత కేంద్రాలకు ట్యాబ్‌లు



సహిత ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న చంద్రశేఖరరెడ్డి

చిల్లకూరు : భవిత కేంద్రంలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ట్యాబ్‌ల ద్వారా విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా బుధవారం భవిత కేంద్రంలోని సహిత విద్య ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. తిరుపతి జిల్లా సహిత విద్య సమన్వయకర్త చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో నూతన విధానాలను తీసుకువస్తోందన్నారు. దివ్యాంగులైన పిల్లలకు కూడా ట్యాబ్‌ల ద్వారా విద్యను అందించేలా చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. గూడూరు డివిజన్‌లోని చిల్లకూరు, కోట, గూడూరు, ఓజిలి, మండలాల్లోని భవిత కేంద్రాల్లో పనిచేసే సహిత విద్య ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు.

అన్నదానం



గూడూరు రూరల్ : గూడూరు పట్టణంలోని కామాక్షిదేవి సమేత సోమేశ్వరాలయం వద్ద బుధవారం అన్నదానం చేశారు. దాతల సహకారంతో ప్రతి బుధవారమూ అన్నదానం చేస్తున్నట్టు అర్చకుడు పుల్లయ్యస్వామి తెలిపారు.

సంక్షేమం కావాలంటే జగనన్న రావాలి



సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభిస్తున్న మధుసూదన్ రెడ్డి

పుత్తూరు: సంక్షేమం, అభివృద్ధి కొనసాగేందుకు మరోమారు ఏపీకి జగనన్న సీఎం కావాలని నగరి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మధుసూదన్‌రెడ్డి తెలిపారు. పుత్తూరు మండలం తిరుమలకుప్పం సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమాభివృద్ధి లబ్ధి బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగుర వేశారు. అనంతరం గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరించి ప్రజాతీర్పును కోరారు. ప్రజలంతా వైఎస్సార్ సీపీ సంక్షేమ పాలనకు మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమం, అభివృద్ధి పనుల నుంచి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రతిపక్ష పార్టీ అసత్యపు ప్రచారం చేస్తోందని తెలిపారు. దీన్ని తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎంపీపీ మునివేలు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

సైదాపురం: ఆత్మకూరు సబ్ డివిజన్‌లో నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు డీఎస్పీ కోటారెడ్డి తెలిపారు. ఆయన బుధవారం స్థానికపోలీసు స్టేషన్‌ను తనిఖీ చేశారు. కేసుల రికార్డులను పరిశీలించారు. రాపూరు సీఐ సుబ్రమణ్యం, ఎస్ఐ వాసు ఉన్నారు.

అయ్యప్ప స్వామికి పూజలు

వెంకటగిరి రూరల్ : పట్టణంలోని కుమ్మరిగుంట సమీపంలో ఉన్న అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం శబరి భక్త బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామి మోహిని అలంకారంలో భక్తులను అనుగ్రహించారు. అయ్యప్ప మాల ధరించిన భక్తులు భజనలు చేశారు. అనంతరం వారికి భిక్ష కార్యక్రమం నిర్వహించారు.

జగన్‌తో భావితరాల భవిష్యత్‌కు భరోసా

చిట్టమూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి భావి తరాల బంగారు భవిష్యత్‌కు భరోసా ఇస్తూ పాలన సాగిస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. మండలంలోని మొలకలపూడి గ్రామంలో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చిప్పల వెంకటయ్య, గంగాల రవణయ్య, ఎంపీడీవో షాలెట్, ఈవోపీఆర్డీ మనోహర్ గౌడ్ పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాత జగనన్న

పెళ్లకూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తూ సంక్షేమ ప్రదాతగా పేరు పొందారని ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి తెలిపారు. తాళ్వాయిపాడు గ్రామంలో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్‌బాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఒబ్బు వెంకటరత్నం, నాయకులు బాల సుబ్రమణ్యం, వీరకుమార్, కృష్ణయ్య, అశోక్, కార్యదర్శి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

చిల్లకూరు : సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని జెడ్పీటీసీ మన్నెం శీనయ్య తెలిపారు. మండలంలోని తిక్కవరం సచివాలయం పరిధిలో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గతంలో సంక్షేమ పథకాల కోసం పేదలు అధికారులు, నాయకులు, కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని తెలిపారు. ప్రస్తుతం వలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే అందుతున్నాయన్నారు. అనంతరం సచివాలయంలో సంక్షేమ పథకాలు లబ్ధిపొందిన వారి వివరాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఓడూరు సతీష్‌రెడ్డి, నాయకులు ఓడూరు బాలక్రిష్ణారెడ్డి, ఉడతా శ్రీనివాసులుయాదవ్, ఈవో పీఆర్‌డీ మాణిక్యం, పంచాయతీ కార్యదర్శి రమణయ్య పాల్గొన్నారు.

చిరస్థాయిగా నిలిచేలా సంక్షేమం, అభివృద్ధి

నాయుడుపేట టౌన్ : దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలుతోపాటు అభివృద్ధి పనులు చేశారని మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ తెలిపారు. బేరిపేట సచివాలయం వద్ద బుధవారం సాయంత్రం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. అర్బన్ జేసీఎస్ కన్వీనర్ సీహెచ్ కుమార్, నాయకులు కేఎంవీ కళాచంద్ర, ఏ శ్రీకాంత్, సీహెచ్ చెంగయ్య, సీ వెంకటేశ్వర్లు, వక్ఫ్ బోర్డు జిల్లా డైరెక్టర్ షరీఫ్, ఎంఎల్‌వో షరీఫ్, మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ షేక్ షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.



చిల్లకూరు: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ మన్నెం శీనయ్య

నాయుడుపేటలో..

నాయుడుపేట : మండలంలోని కాపులూరు సచివాలయం వద్ద బుధవారం సాయంత్రం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈవోపీఆర్డీ వీబీ శర్మ సంక్షేమ పథకాలతో లబ్ధిపొందిన వారి వివరాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

వాకాడులో..

వాకాడు: మండల కేంద్రమైన వాకాడు–2 సచివాలయం పరిధిలో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నేదురుమల్లి ఉదయ్‌శేఖర్‌రెడ్డి, ఉప సర్పంచి పాపారెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గోపీనాథ్, సర్పంచి వెంకటరత్నమ్మ, నాయకులు రౌతు రామకృష్ణ, కోటిరెడ్డి, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పారదర్శక పాలన

బాలాయపల్లి (డక్కిలి): రాష్ట్రంలో పారదర్శక పాలన సాగుతోందని ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బాబి చౌదరి తెలిపారు. పిగిలాం సచివాలయంలో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కృష్ణమనాయుడు, వెంకటరామనాయుడు, సుబ్బానాయుడు, రామకృష్ణమనాయుడు, రమణయ్య నాయుడు, వెంకటేశ్వర్లు, శ్రీహరి నాయుడు, మహేంద్ర, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వమే మళ్లీ రావాలి

డక్కిలి: అర్హతే ప్రామాణికంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో గెలిపించుకుని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పెట్లూరు జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ గోను రాజశేఖర్ పిలుపునిచ్చారు. తీర్థంపాడు సచివాలయంలో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆల్తూరుపాడు సొసైటీ అధ్యక్షుడు పీ దశరథరామిరెడ్డి, సర్పంచులు ఈశ్వరయ్య, రత్నయ్య, నాయకులు పెట్లూరు రాజారెడ్డి, చాట్ల వెంకటాద్రి, చప్పిడి గోవిందరెడ్డి, పీ కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి హామీని నెరవేర్చిన ఘనత జగన్నదే

వెంకటగిరి(సైదాపురం) : ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ తెలిపారు. వెంకటగిరి పట్టణంలోని పాతకోట సచివాలయం వద్ద బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ జి.ఢిల్లీబాబు, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద, జేసీఎస్ కన్వీనర్ పులి ప్రసాద్‌రెడ్డి, పి.లక్ష్మి, కౌన్సిలర్లు ప్రభావతి, కళ్యాణి, గోపాలకృష్ణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.



బాలాయపల్లి: కిట్లు అందజేస్తున్న ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి



డక్కిలి: వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

వెంకటగిరి రూరల్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కాల్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. మండలంలోని యాతలూరు సచివాలయం పరిధిలో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ ఎం.వెంకటేశ్వర్లు, యాతలూరు సర్పంచ్ పెంచలమ్మ, వైస్ సర్పంచ్ శ్రీరామ్ దివ్య, నేతలు శ్రీనివాసులురెడ్డి, యాతలూరు సుబ్బరాయులు, భాస్కర్, పాపిరెడ్డి, వేణురెడ్డి పాల్గొన్నారు.

కలువాయిలో..

కలువాయి: మండలంలోని కనుపూరుపల్లి సచివాలయం పరిధిలో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బి.అనిల్‌కుమార్ రెడ్డి, ఎంపీపీ ఆర్.లక్ష్మీదేవి, ఉపాధ్యక్షులు పి.పెంచల నరసారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మాదాసు యజ్ఞపవన్ పాల్గొన్నారు.

రాపూరులో..

రాపూరు: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు కావాలంటే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి తెలిపారు. గుండవోలు సచివాలయంలో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, విశ్వనాథరెడ్డి, సుబ్బారెడ్డి, వరబాబు, నారసింహారెడ్డి, బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న సన్నారెడ్డి



పెళ్లకూరు: మాట్లాడుతున్న ఎంపీపీ శేఖర్‌రెడ్డి



నాయుడుపేట టౌన్ : సంక్షేమ పథకాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు



నాయుడుపేట: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు



వాకాడు: వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నేతలు



వెంకటగిరి: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ



వెంకటగిరి రూరల్ : సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



కలువాయి: సంక్షేమ బుక్‌లెట్ అందజేస్తున్న నాయకులు



రాపూరు: గుండవోలులో పార్టీ జెండాను ఎగురవేస్తున్న నాయకులు

ఆడుదాం ఆంధ్రాకు రిజిస్ట్రేషన్ చేయించండి

చిల్లకూరు : ఆడుదాం ఆంధ్రాకు క్రీడాకారులతో రిజిస్ట్రేషన్ చేయించాలని ఎంపీడీవో వెంకటసూర్య సాయి తెలిపారు. ఆయన బుధవారం ఉన్నత పాఠశాలల పీడీలు, పీఈటీలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఖోఖో, వాలీబాల్, క్రికెట్, షటిల్, కబడ్డీ పోటీలను నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఇందులో 15 ఏళ్లు దాటిన యువతీ, యువకులు పాల్గొనవచ్చన్నారు. క్రీడాకారులను ఎంపిక చేసే బాధ్యత పీడీలు, పీఈటీలదేనని పేర్కొన్నారు. సచివాలయం స్థాయిలో విజేతలైన వారు మండలం, తర్వాత నియోకవర్గ, జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని వివరించారు. కార్యక్రమాన్ని పటిష్టంగా చేపట్టేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎంఈవో సనత్‌కుమార్, మండల కో ఆర్డినేటర్ శ్రీనివాసులు, ఈవోపీఆర్‌డీ మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాను విజయవంతం చేద్దాం

కోట: ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను విజయవంతం చేద్దామని ఎంపీడీవో భవాని సూచించారు. ఆమె బుధవారం ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, పీడీలతో సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ క్రీడల్లో రాణించడం ద్వారా మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. డిసెంబర్ 15 నుంచి ప్రారంభమయ్యే ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలకు మైదానాలను సిద్ధం చేయాలన్నారు. ఎంఈఓ వెంకటసునీల్ పాల్గొన్నారు.

క్రీడాకారుల ప్రోత్సాహానికే ఆడుదాం ఆంధ్రా

రాపూరు: క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని మండల ప్రత్యేకధికారి తిరుపతయ్య తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం అధికారులు, పీడీలు, పీఈటీలు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. మండల స్థాయిలో డిసెంబర్ 15 నుంచి 2024 ఫిబ్రవరి 8 వరకు వివిధ క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తిగల వారు ఆన్‌లైన్ లేదా వలంటీర్ల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఏవో శివభాస్కర్, పీడీలు విజయకుమారి, రమేష్, ఎంఈవో శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు

గూడూరు రూరల్ : స్థానిక ఆర్డీవో కార్యాలయంలో బుధవారం డీఆర్‌వో పెంచలకిషోర్ ఆధ్వర్యంలో అసైన్‌మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు, ఎమ్మెల్సీలు మేరిగ మురళీధర్, బల్లి కళ్యాణ చక్రవర్తి, గూడూరు ఆర్డీవో కిరణ్‌కుమార్ పాల్గొన్నారు. గూడూరు డివిజన్‌లో నెలకొన్న పలు సమస్యలను డీఆర్‌వో దృష్టికి తీసుకువచ్చారు. ఆయన మాట్లాడుతూ అసైన్‌మెంట్ కమిటీ ద్వారా భూములను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అనంతరం పేదలకు పంపిణీ చేస్తామన్నారు. డివిజన్‌లోని గొల్లపల్లి, నెలబల్లిరెట్టపల్లి, తిరువెంగళాయపల్లి గ్రామాల దళితులకు చెందిన భూసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



ప్రజల సమస్యలను వింటున్న డీఆర్‌వో పెంచలకిషోర్

ఊపందుకున్న వ్యవసాయ పనులు

ఓజిలి: మండలంలో వారం రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. ఓజిలి, భట్లకనుపూరు, బత్తలాపురం గ్రామాల్లో 500 ఎకరాల్లో ఎల్లి పైర్లు సాగు చేస్తున్నారు. పున్నేపల్లి, నెమళ్లపూడి, మానమాల, జోష్యవారికండిగ, గ్రద్దగుంట, ఇనుగుంట, వజ్జవారిపాళెం గ్రామాల్లో సుమారు వెయ్యి ఎకరాల్లో నాట్లు వేసేందుకు సిద్ధమయ్యారు. కర్రబల్లవోలు, కొండవల్లిపాడు, వెంకటరెడ్డిపాళెం, కురుగొండ గ్రామాల్లో పచ్చిరొట్ట పైర్లను ట్రాక్టర్లతో దుక్కి చేస్తున్నారు. పున్నేపల్లి, మానమాల గ్రామాల వద్ద మామిడి కాలువపై వర్షపు నీరు చప్టాలపై ప్రవహిస్తోంది.

గూడూరులో..

గూడూరు రూరల్ : గూడూరు పట్టణం, రూరల్ ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. వీధులు, రోడ్లు జలమయమయ్యాయి. చెరువుల్లోకి నీరు చేరుతుండడంతో రైతులు వరి సాగు చేసేందుకు నారు మడులు సిద్ధం చేసుకుంటున్నారు.

వెంకటగిరిలో..

వెంకటగిరి రూరల్ : మండలంలో కురుస్తున్న భారీ వర్షానికి వెంకటగిరి సమీపంలో ఉన్న కైవల్యా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, ఎస్ఐ నరసింహారావు పాత శివాలయం వద్ద కైవల్యానది చప్టా వద్దకు చేరుకుని అటువైపు ఎవరూ వెళ్లకుండా ముళ్ల కంచె ఏర్పాటు చేశారు. వర్షానికి అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. పట్టణంలోని బంగారుపేటలో పి.వెంకటకృష్ణయ్య అనే వ్యక్తికి దహన సంస్కారాలు చేసేందుకు శ్మశానవాటికకు వెళ్లడానికి ఇబ్బంది తలెత్తింది. దీంతో స్థానికులు వాగు కట్టు వద్దే అంత్యక్రియలు నిర్వహించుకోవాల్సి వచ్చింది.

సైదాపురంలో..

సైదాపురం: మండలంలో రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షంతో నిమ్మ, మామిడి రైతులకు కొంత ఊరట లభించింది. చెరువుల్లోకి నీరు చేరుతుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కైవల్యా నది ప్రవహిస్తోంది.

డక్కిలిలో..

డక్కిలి: మండలంలో బుధవారం ఎడ తెరిపి లేకుండా వర్షం కురిసింది. డక్కిలిలోని రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఈ వర్షం రైతులకు ఊరటనిచ్చింది. వరి నార్లు పోసుకున్న రైతులు నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. అదేవిధంగా బాలాయపల్లి మండలంలోనూ రెండు రోజులుగా జోరు వానం కురుస్తోంది. పలు గ్రామాల్లోని రైతులు వరిసాగు చేసేందుకు సిద్ధమయ్యారు. చెరువుల్లోకీ నీరు చేరుతోంది.



వెంకటగిరి: పాతశివాలయం చప్టా వద్ద స్థానికులను అప్రమత్తం చేస్తున్న అధికారులు

రాపూరులో...

రాపూరు: మండలంలో బుధవారం ఉదయం నుంచి వర్షం కురుస్తూనే ఉంది. దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెరువుల్లోకి నీరు చేరుతుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సొంతింటి కల నెరవేర్చడమే జగనన్న లక్ష్యం



భూమిపూజలో పాల్గొన్న నాయకులు

కలువాయి: పేదల సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తోందని జెడ్పీటీసీ బి.అనిల్‌కుమార్ రెడ్డి తెలిపారు. బాలాజీరావుపేటలోని జగనన్న కాలనీలో బుధవారం ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ నవరత్నాలు పథకంలో భాగంగా ప్రభుత్వం పేదలందరికీ సొంత ఇళ్లను నిర్మించి ఇస్తుందన్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, ఎంపీపీ ఆర్ లక్ష్మీదేవి, సర్పంచ్ ఎస్.సురేష్ రెడ్డి, ఎంపీటీసీ ప్రసాద్, సోమల మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు నిధులు

గూడూరు రూరల్ : నాడు–నేడు ద్వారా అంగన్‌వాడీలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు జిల్లా ప్లానింగ్ కోర్డినేటర్ కె.రామచంద్రారెడ్డి తెలిపారు. గూడూరులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం గూడూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని గూడూరు, చిల్లకూరు మండలాలకు చెందిన అంగనవాడీ కార్యకర్తలకు నాడు–నేడుపై శిక్షణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ గూడూరు, చిల్లకూరు మండలాల్లోని 81 అంగన్‌వాడీ కేంద్రాలకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఏడుగురు సభ్యులతో మదర్స్ కమిటీని ఏర్పాటు చేయాలని సూచించా రు. బ్యాంకు ఖాతాలను తెరిచి వసతుల ప్రతిపాదనలను సిద్ధం చేయాలని కోరారు. సీడీపీవో మెహబూబి, గూడూ రు, చిల్లకూరు ఎంఈవోలు కాంచన, రవూఫ్, ఏఈలు రాజ్‌కుమార్, జనార్ధన్ పాల్గొన్నారు.

ప్రతి సమస్యకూ పరిష్కారం

దొరవారిసత్రం : జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన ప్రతి సమస్యను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని సూళ్లూరుపేట ఆర్డీవో చంద్రముని ఆదేశించారు. ఆయన బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి విచ్చేసిన ప్రజలు వివిధ సమస్యలను ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. వాటిని ఆయా శాఖల అధికారులకు బట్వాడా చేసి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దువ్వూరు గోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్, ఎంపీడీవో రఘురామయ్య, తహసీల్దార్ గోపీనాథ్‌రెడ్డి, డిప్యూటీ డీఈవో శివప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అర్జీలను పరిశీలిస్తున్న ఆర్డీవో చంద్రముని

వైభవంగా శోభాయాత్ర

గూడూరు రూరల్ : అయోధ్య శ్రీరామ మందిరం నుంచి వచ్చిన శ్రీరాముని అక్షింతలకు బుధవారం గూడూరు పట్టణంలోని అశోకనాథస్వామి ఆలయంలో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో పూజలు చేశారు. అనంతరం శోభాయాత్ర చేపట్టారు. యాత్ర కోదండ రామాంజనేయస్వామి ఆలయం వరకు సాగింది. అనంతరం మండలాల వారీగా అక్షింతలను వితరణ చేశారు. వీహెచ్‌పీ నాయకుడు రామ్మోహన్‌రావు మాట్లాడుతూ అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముని అక్షింతలను జనవరి ఒకటి నుంచి 15వ తేదీ వరకు ప్రతి ఇంటికీ అందజేస్తామన్నారు. జనవరి 22నన అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠ అనంతరం అక్షింతలను భక్తులు తలపై చల్లుకోవాలని సూచించారు. వీహెచ్‌పీ అధ్యక్షుడు మురళీరెడ్డి, రమణయ్య, ఆర్.వి.రావు, శ్రీకంటి రామ్మోహన్‌రావు, మయూరి శ్యామ్ యాదవ్, సనత్‌కుమార్‌రెడ్డి, మల్లికార్జున్, మనోజ్, చిన్న, తదితరులు పాల్గొన్నారు.



శోభాయాత్రలో వీహెచ్‌పీ నాయకులు, చిన్నారులు

విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

చిల్లకూరు : తీర ప్రాంతంలోని మూడు గ్రామాలకు చెందిన విద్యార్థులకు చదువులో మెళకువలు నేర్పించడంతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధం చేసేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు జిందాల్(సింహపురి) పవర్ ప్రాజెక్టు ప్లైలెట్ హెడ్ శ్రీనివాసరావు తెలిపారు. గుమ్మళ్లదిబ్బలోని ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించేందుకు ట్యూటర్లకు శిక్షణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ పరిశ్రమ సీఎస్ఆర్‌లో భాగంగా తీర ప్రాంతంలోని తమ్మినపట్నం, వరగలి, మోమిడి గ్రామాల్లోని 8 నుంచి 10 తరగతుల విద్యార్థులకు ప్రతి రోజూ సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇందుకు తల్లిదండ్రులు కూడా సహకారం అందించాలని కోరారు. అదేవిధంగా విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్, మహిళా క్లబ్ ద్వారా ఇంటి వద్దనే కుట్లు, అల్లికలపై శిక్షణ ఇవ్వనున్నట్టు వివరించారు. స్వర్ణల తారావ్, సూరేన్‌పుట్టి, జోబేన్‌మ్యాథ్యు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జిందాల్ పరిశ్రమ ప్రతినిధులు

3న కార్తీక వన భోజనాలు

గూడూరు రూరల్ : మనుబోలు మండలంలోని కామాక్షిదేవి సమేత సంగమేశ్వర స్వామి ఆలయంలో డిసెంబరు 3న రుద్రాభిషేక సహిత బ్రాహ్మణ కార్తీక మాస వన సమారాధన(వన భోజనాలు) కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఆదిశంకరాచార్య బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు తెలిపారు. బ్రాహ్మణ బంధుమిత్రులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.